WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epaperteluguiyothidaily. in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 112 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506


## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



- వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం
- కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తాము వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని వెల్లడి
- సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్

తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి,



## ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాం

- సీజేపీ నిరసనలపై నిషేధానికి సుప్రీం నిరాకరణ
- సెప్టెంబర్ 5న కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనలపై నిషేధం కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ
- ప్రతిఒక్కరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడి
- విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఇతర విషయాలతో పాటు ఈ పిటిషన్‌ను కూడా సెప్టెంబర్ 10కి వాయిదా

# క్షణం విశ్రాంతి తీసుకోలేదు

- వెయ్యి రోజులుగా పనిచేస్తూనే ఉన్నా: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రతిపక్ష నాయకుడు పేదల కోసం ఒక్క గంట కూడా పనిచేయలేదు
- ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి
- ఇందుకోసం జిల్లాల్లో బైక్ ర్యాలీలు, 6న హైదరాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేయాలి
- లేదంటే 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావాలి
- ఎవరేం చేశారో చర్చిద్దాం.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం
- మూసారాంబాగ్ హైలెవల్ వంతెన ప్రారంభ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల్లో తాను ఒక్క క్షణం కూడా విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నానని ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఈ వెయ్యి రోజుల్లో కనీసం ఒక్క గంటైనా పేదల కోసం పని చేశారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని మూసారాంబాగ్ హైలెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం నిర్వహించిన సభలో కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో ఫాంహౌస్‌లో పడుకుంటే సరిపోతుందా అని మండిపడ్డారు. తొమ్మిదిన్నరేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్.. కొడుకు, అల్లుడు, కుటుంబ సభ్యులను మంత్రులు, ఎంపీలుగా చేసుకున్నారని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో తన



## నౌకాదళంలోకి మరో స్వదేశీ అస్త్రం

- ఏకంగా 300 మీటర్ల లోతులో సైతం ఆపరేషన్లు
- ఇండియన్ నేవీలోకి అధికారికంగా చేరిన నిపుణ్ డైవింగ్ సపోర్ట్ వెస్సెల్
- సముద్ర గర్భంలో క్లిష్టమైన ఆపరేషన్లకు పెరిగిన బలం
- సబ్‌మెరైన్ల రెస్క్యూలోనూ కీలకం
- హిందూ మహాసముద్ర ప్రాంతంలో పెరిగిన నేవీ సామర్థ్యం

## దేశంలో మళ్లీ వరుణుడి బీభత్సం



- తెలుగు రాష్ట్రాలకు వర్షాల హెచ్చరిక
- ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం, చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక

## రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు




- నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!
- త్వరలో రక్షణ రంగంలోనూ విదేశీ పెట్టుబడుల ప్రవాహం
- నిబంధనల్ని సడలించే యోచనలో కేంద్రం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం
- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 3 లక్షల కోట్లను చేరుకోవడమే లక్ష్యం!

# విదేశీ విద్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



- హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ క్యాంపస్‌లు
- లండన్, యూఎస్ యూనివర్సిటీలతో ఒప్పందాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- హైదరాబాద్‌లో విదేశీ వర్సిటీల క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలకు నిర్దేశం
- గ్లోబల్ సమ్మిట్‌లో విద్య, క్రీడా సంస్థలపై ట్రాక్ ఏర్పాటుకు సూచన

హైదరాబాద్

హైదరాబాద్‌కు ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు రాబోతున్నాయి. అమెరికా, లండన్ వెళ్లకుండా మహానగరం నుంచే విదేశీ విద్య చదివే అవకాశం రానుంది. ఇటీవల లండన్, అమెరికా పర్యటనలో ప్రభుత్వం పలు యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకుంది. విదేశీ విద్యా సంస్థలతో ఒప్పందాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వివిధ యూనివర్సిటీలతో జరిగిన ఒప్పందాలు, చర్చలను అధికారులు సీఎంకు వివరించారు. అమెరికాలోని ప్రముఖ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, ఇంగ్లండ్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య, యూనివర్సిటీ ఆఫ్ లండన్... భారత్‌లో తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాయి. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. లండన్ స్కూల్ ఆఫ్



## మలేరియాపై భారత్ భారీ విజయం

- 10 ఏళ్లలో 80 శాతం తగ్గిన కేసులు..
- పదేళ్లలో 80 శాతం తగ్గిన మలేరియా కేసులు
- 80 శాతం తగ్గిన మలేరియా మరణాలు
- 155 నుంచి 33కు తగ్గిన సమస్యాత్మక జిల్లాలు
- 160 జిల్లాల్లో నమోదు కాని స్థానిక కేసులు
- 33 జిల్లాల్లోనే 64 శాతం కేసులు నమోదు



## ఫిర్యాదు చేయలేం.. కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం

- అందుబాటులో లేని 6, 7, 8 ఫారాలు
- ప్రింటింగ్ బాధ్యతలు ఈఆర్వోలకు
- పట్టించుకోని యంత్రాంగం
- మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్‌లో చేసుకోవాలంటూ సూచనలు
- పత్రాలు అందుబాటులో లేక ఓటర్ల ఇక్కట్లు
- ఆదేశాలు జారీ చేసినా అంతంతే

హైదరాబాద్

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పునకు కావాల్సిన ఫారాలు 6, 7, 8 అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతి పోలింగ్ బూత్ అధికారి (బీఎల్‌వో) వద్ద ఈ పత్రాలను ఉంచాలని ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేసినా కూడా ఇది ఎక్కడా అమలు కావడం లేదు. నోటీసులతో పాటు ఇతర ఫారాల ప్రింటింగ్ బాధ్యతలను జిల్లాల వారీగా ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవోలకు) రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాలయం

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# మియాపూర్ విడియా కాలనీలో అధ్వానంగా రోడ్లు





**నిలిచిపోయిన అంబులెన్స్, స్కూల్ బస్సులు రాక విద్యార్థుల అవస్థలు**
**మరోసారి డీసీకి ఫిర్యాదు చేసిన స్థానికులు**

**తెలుగుజ్యోతి,మియాపూర్ ఆగష్టు 31:**

శేరిలింగంపల్లి పరిధిలోని విడియా/ఎఫ్-సి-ఐ కాలనీ, వైష్ణవి ఎన్‌క్లేవ్, బాలాజీ అపార్ట్‌మెంట్స్ మరియు అక్బర్ మ్యాన్షన్ ప్రాంతాల్లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయినా, రోడ్డును పునరుద్ధరించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలను సరిగ్గా పూడ్చకపోవడంతో ఇటీవల ఓ అంబులెన్స్ రోడ్డుపై ఇరుక్కుపోయిందని, రోడ్డు బాగ లేకపోవడంతో స్కూల్ బస్సులు కాలనీలోకి రావడానికి నిరాకరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రతిరోజూ స్కూల్ పిల్లలు, బాటసారులు మరియు అత్యవసర వైద్యం అవసరమైన వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి అనుమతులు లభించాయని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్వయంగా పరిశీలించి, శంకుస్థాపనలు సైతం చేశారని, కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని వారు తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే ఈ నెల 11వ తేదీన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన రోడ్డు పునరుద్ధరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కాలనీవాసులు ఎం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు కోరారు.

# పదేళ్ల ప్రజాసేవకు ప్రతిఫలంగా మారమోని శ్రీశైలం యాదవ్ కు "సేవారత్న" అవార్డు.

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, ఆగష్టు 31:**

"ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి... అవసరమైన వారికి చేతనైన సహాయం చేయాలి" అనే సేవా సంకల్పంతో గత 10 సంవత్సరాలుగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిరంతరం ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్‌కు "సేవారత్న అవార్డు" లభించింది. గత దశాబ్ద కాలంగా రక్తదానం, అన్నదానం, పేద విద్యార్థుల విద్యా ఫీజుల చెల్లింపు, ఆసుపత్రుల్లో వైద్య సహాయం, మెడికల్ సహాయం, అనాథాశ్రమాలు వృద్ధాశ్రమాలకు ఆహార పంపిణీ, నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మానవతా విలువలను చాటుతున్నారు. ఎలాంటి ప్రచారం ఆశించకుండా సేవ చేయడమే లక్ష్యంగా మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించిన శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి




సమస్త ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం" కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్‌కు "సేవారత్న అవార్డు" ను ప్రదానం చేశారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ మెయిన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యవస్థాపకులు బి. నరేంద్ర యాదవ్ శ్రీశైలం యాదవ్‌ను అభినందించి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, "ఈ అవార్డును నా వ్యక్తిగత గౌరవంగా కాకుండా గత 10 సంవత్సరాలుగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందిస్తున్న ప్రతి సేవా కార్యకర్తకు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ గుర్తింపు మాకు మరింత బాధ్యతను పెంచింది. భవిష్యత్తులో మరింత మంది జీవితాల్లో వెలుగు నింపేలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం" అని అన్నారు. ప్రజాసేవకు పదేళ్లుగా అంకితమైన శ్రీశైలం యాదవ్‌కు "సేవారత్న" అవార్డు లభించడంపై పలువురు అభినందనలు తెలిపారు.


# ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యకు ఏడాది పూర్తి

**9 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉచిత డిజిటల్ అభ్యసన వనరులు**
**6 వేల పాఠశాలల్లో 20 వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ**
**గణితం, సైన్స్ అభ్యసనంలో విద్యార్థుల ఆసక్తి పెంపు**
**డిజిటల్ విద్యను మరింత విస్తరించేందుకు విద్యాశాఖ చర్యలు**

**హైదరాబాద్, ఆగస్టు 31 (తెలుగుజ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, సైన్స్ విద్యను డిజిటల్ వనరులతో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ, ఖాన్ అకాడమీ ఇండియా సంయుక్తంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్త కార్యక్రమం తొలి ఏడాదిలోనే కీలక మైలురాయిని చేరుకుంది. 2025--26 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉచిత డిజిటల్ అభ్యసన వనరులు అందుబాటులోకి వచ్చాయి.తెలంగాణ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని జూన్ 2025లో ప్రారంభించారు. ఇప్పటివరకు సిద్దిపేట్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు 6 వేల పాఠశాలల్లో సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సొసైటీ పాఠశాలలు, ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఈ కార్యక్రమంలో భాగమయ్యాయి. రాష్ట్రంలోని మొత్తం పాఠశాలల్లో దాదాపు 75 శాతం వరకు కార్యక్రమం విస్తరించడం విశేషం.విద్యార్థులు గణితం, సైన్స్ అంశాల్లో క్రమం తప్పకుండా సాధన చేసేలా పాఠశాల విద్యాశాఖ వారపు ఆన్‌లైన్ అభ్యసన మార్గదర్శకాలను అమలు చేసింది. కార్యక్రమ పురోగతిని పర్యవేక్షించేందుకు ఖాన్ అకాడమీ ఇండియా అందించిన సమాచారం, డేటా ఆధారిత విశ్లేషణలు, కార్యాచరణ సూచనలు ఉపయోగపడుతున్నాయి.విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా, ఐఏఎస్ మాట్లాడుతూ, తొలి ఏడాదిలోనే 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు డిజిటల్ అభ్యసన అవకాశాలు చేరువ కావడం తెలంగాణ విద్యారంగంలో ముఖ్యమైన



ముందడుగని తెలిపారు. డిజిటల్ గణితం, సైన్స్ అభ్యసనను విద్యార్థుల రోజువారీ విద్యలో స్థిరమైన భాగంగా మార్చడమే తదుపరి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సీఈఆర్టీ, ఖాన్ అకాడమీ ఇండియా సంయుక్తంగా 200 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేసింది. వారు మండల వనరుల వ్యక్తులకు శిక్షణ ఇవ్వగా, అనంతరం మండల స్థాయిలో గణితం, సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ శిక్షణ విధానం ద్వారా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయికి విజయవంతంగా విస్తరించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోనూ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. లక్ష మందికి పైగా విద్యార్థులు నమోదు కావడం, ఆయా పాఠశాలల మొత్తం విద్యార్థుల సంఖ్యలో దాదాపు 84 శాతానికి చేరుకోవడం గమనార్హం. ముఖ్యంగా సైన్స్ అభ్యసనంపై విద్యార్థులు అధిక ఆసక్తి చూపుతున్నట్లు అధికారులు తెలిపారు.ఖాన్ అకాడమీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి వాసుదేవన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ నాయకత్వం, ఎస్సీఈఆర్టీ సహకారం, జిల్లా అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు.

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించడంతోపాటు విద్యార్థుల అభ్యసన నాణ్యత, డిజిటల్ వనరుల క్రమబద్ధమైన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. జిల్లా నోడల్ అధికారులు వారపు పర్యవేక్షణ ద్వారా పాఠశాలలకు అవసరమైన సహకారం అందించనున్నారు.

## పాతర్లపాడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు

**లఖ్భేదంగా, వైభవంగా పూర్తి!...**

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామ మహిళలు... అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్, ప్రజాప్రతినిధులు...చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 30 తెలుగు జ్యోతి ప్రతినిధి : గ్రామంలో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు ఆదివారం నాడు అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో, నేత్రపర్వంగా జరిగాయి. ఈ పవిత్ర పండుగను పురస్కరించుకుని గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.గ్రామ మహిళలు ఉదయాన్నే నిష్ఠతో బోనాలను సిద్ధం చేసుకుని, శోభాయాత్రగా ఆలయానికి చేరుకున్నారు. శిరస్సుపై బోనాలు ధరించి, మంగళహారతులతో ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

**దద్దరిల్లిన గ్రామ వీధులు -- ప్రత్యేక ఆకర్షణగా కోలాటాలు...**

డీజే వాయిద్యాలు, సంప్రదాయ డప్పు చప్పుళ్లతో గ్రామ వీధుల గుండా భక్తులు ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సందర్భంగా యువకులు చేసిన ఉత్సాహభరితమైన నృత్యాలు, మహిళలు, యువతుల కోలాటం ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల శివసత్తుల పూనకాలతో గ్రామం అంతా అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, ముఖ్యాధికారులు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. మన ఊరు, పల్లె ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సకల సంపదలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు.

## చిక్కడపల్లిలో ఘనంగా డాక్టర్ ఈశ్వరప్ప హోమియోపతి ఆసుపత్రి ప్రారంభం







**తెలుగు జ్యోతి ఆగస్ట్ 31 చిక్కడపల్లి:**

హైదరాబాద్ చిక్కడపల్లి ప్రాంతంలో డాక్టర్ ఈశ్వరప్ప హోమియోపతి ఆసుపత్రి నూతన భవనం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ పవని గారు హాజరై ఆసుపత్రిని ప్రారంభించి నిర్వాహకులు దండేపు బస్వా నందం గారికి శుభాకాంక్షలు తెలిపారు డాక్టర్ దండేపు బస్వానందం గారు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 35 సంవత్సరాల క్రితం చిన్న క్లినిక్‌గా ప్రారంభమైన డాక్టర్ ఈశ్వరప్ప హోమియోపతి వైద్య సేవలు, నేడు ఆధునిక సదుపాయాలతో కూడిన ఆరు అంతస్తుల ఆసుపత్రి భవనంగా విస్తరించడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రజలకు హోమియోపతి వైద్య సేవలు అందిస్తూ, రోగుల విశ్వాసాన్ని పొందిన సంస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. నూతన ఆసుపత్రిలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు హోమియోపతి వైద్య సేవలతో పాటు ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా ఇన్‌పేషెంట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. దీంతో చికిత్స కోసం వచ్చే రోగులకు అవసరమైన వైద్య పర్యవేక్షణ, సంరక్షణ అందించేందుకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, చిన్న క్లినిక్ నుంచి ఆరు అంతస్తుల ఆసుపత్రిగా ఎదగడం వెనుక డాక్టర్ ఈశ్వరప్ప కుటుంబం, వైద్య బృందం చేసిన కృషి, ప్రజల ఆదరణ ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు, రోగులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని నూతన ఆసుపత్రి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# కూకట్‌పల్లిలోని కెపిహెచ్‌బి ఐరిస్ భవనంలో "షీ డిజైనర్ స్టూడియో" ఘన ప్రారంభోత్సవం







**తెలుగు జ్యోతి ఆగస్టు 31 కూకట్‌పల్లి:**

మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, నూతన నమూనా వస్త్రాలను అందించే "షీ డిజైనర్ స్టూడియో" ప్రారంభోత్సవ వేడుక సోమవారం కూకట్‌పల్లిలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ గారు, ప్రత్యేక అతిథిగా శ్రీమతి బండి లకుమ దేవి గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి షీ డిజైనర్ స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, మహిళలకు నూతన ఫ్యాషన్‌కు అనుగుణంగా నాణ్యమైన నమూనా దుస్తులను అందించేందుకు షీ డిజైనర్ స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బాబు, గాదే శివ చౌదరి, రామారావు, రమణ, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు. షీ డిజైనర్ స్టూడియో నిర్వాహకులకు బండి రమేష్ గారి దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.

# పెంజర్ల రోడ్డులో శ్రీ శ్రీనివాస బేకరీ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**కొత్తూరు, ఆగస్టు 31 (తెలుగు జ్యోతి):**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పెంజర్ల రోడ్డులో క్రిష్ణ రెడ్డి ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బేకరీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగుతూ మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాదారం నరసింహా గౌడ్, జె. శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ మాదారం క్రిష్ణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, శివచారి, వీరమోని శ్రీను, సాగర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, బేకరీ నిర్వాహకులు పాల్గొన్నారు.





# ఘనంగా జర్నలిస్టు జవ్వాజి మధుసూదన్ గౌడ్ కుమార్తె అద్విక మొదటి పుట్టినరోజు వేడుకలు














**చిన్నారి అద్వికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**కొత్తూరు, ఆగస్టు 31 (తెలుగు జ్యోతి):**


కొత్తూరు సీనియర్ జర్నలిస్టు జవ్వాజి మధుసూదన్ గౌడ్ కుమార్తె అద్విక మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. అయ్యప్ప టెంపుల్ సమీపంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకకు రాజకీయ, సామాజిక, జర్నలిజం రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారి అద్వికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై చిన్నారి అద్వికను ఆశీర్వదించారు. అద్విక నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు జవ్వాజి మధుసూదన్ గౌడ్ దంపతులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ చిన్నారికి ఆశీస్సులు అందించారు.

**కళాకారుల ఆటపాటలతో సందడిగా వేడుకలు**

చిన్నారి అద్వికకు స్వాగతం పలుకుతూ కళాకారులు నిర్వహించిన ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల నృత్యాలతో ఫంక్షన్ హాల్‌లో సందడి నెలకొంది. చిన్నారి అద్వికను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు ప్రేమాభిమానాలతో ఆశీర్వదిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కాజా పాషా, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రవీందర్ యాదవ్, శివశంకర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, ఎమ్మెశ్రీలత సత్యనారాయణ, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ తదితరులు పాల్గొని చిన్నారి అద్వికకు శుభాకాంక్షలు తెలిపారు.

**భారీగా హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు**

అద్విక పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, సర్పంచులు గబ్రు చౌహాన్, దయానంద్ గుప్తా, ఎర్రోళ్ల జగన్, బోకుల శ్రీరాములు, గొల్లపల్లి అశోక్, నరసింహారెడ్డి, లలిత గోపాల్ నాయక్, గోవింద్ నాయక్ తదితరులు హాజరయ్యారు. అలాగే నాయకులు మొద్ర క్రాంతి రెడ్డి, ఇందూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, యువ నాయకుడు నవీన్ చారి, కడల శ్రీశైలం, ఎస్ బి పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడ్వకేట్ బుడుగు విజయ్ కుమార్, కొత్తూరు మీడియా మిత్రులు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి భవాని వేణుగోపాల్, సాక్షి రిపోర్టర్ జనార్ధన్, ఈనాడు రమేష్, విశాలాంధ్ర నరోద్దీన్, ప్రజా పక్షం రిపోర్టర్ అనిల్ గుప్తా, నమస్తే తెలంగాణ రిపోర్టర్ నిరంజన్, నవ తెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్, తెలుగు జ్యోతి రిపోర్టర్ బంటారం బాలరాజ్ గౌడ్, ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్, సూర్య రిపోర్టర్ ఆనంద్ గౌడ్, రిపోర్టర్ పెండ్లిమడుగు రవీందర్ గౌడ్, సాయి సూర్య రిపోర్టర్ గోవిందు శ్రీనివాస్, రిపోర్టర్ పెండ్లిమడుగు శ్రీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు, వ్యాపారులు, స్నేహితులు, బంధువులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్తూరులో ఘనంగా 6వ సౌత్ జోన్ ఫ్లయింగ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్--2026







**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 30 (తెలుగు జ్యోతి):**
కొత్తూరు మండలంలోని జేపీ దర్గా బాక్స్ క్రికెట్ మైదానంలో తెలంగాణ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6వ సౌత్ జోన్ ఫ్లయింగ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్--2026 పోటీలు ఆగస్టు 29, 30 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పోటీల్లో కర్ణాటక క్రీడాకారుల ఆధిపత్యం**
సీనియర్ పురుషుల విభాగంలో కర్ణాటక జట్టు ప్రథమ స్థానం సాధించగా, తెలంగాణకు చెందిన లిటిల్ ఏంజెల్ హైస్కూల్ బాలురు ద్వితీయ స్థానంలో నిలిచారు. సీనియర్ మహిళల విభాగంలోనూ కర్ణాటక ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, లిటిల్ ఏంజెల్ హైస్కూల్ బాలికలు ద్వితీయ స్థానం సాధించారు. జూనియర్ బాలుర విభాగంలో కర్ణాటక ప్రథమ స్థానం, ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానం సాధించాయి. సబ్‌జూనియర్ బాలుర విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం, తమిళనాడు ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. జూనియర్ బాలికల విభాగంలో కర్ణాటక ప్రథమ స్థానంలో నిలవగా, తెలంగాణకు చెందిన లిటిల్ ఏంజెల్ హైస్కూల్ విద్యార్థినులు ద్వితీయ స్థానం సాధించారు. సబ్‌జూనియర్ బాలికల విభాగంలో తమిళనాడు ప్రథమ స్థానం సాధించగా, తెలంగాణకు చెందిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ బాలికలు ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలంగాణ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు వివిధ విభాగాల్లో తెలంగాణకు చెందిన లిటిల్ ఏంజెల్ హైస్కూల్, ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాలు సాధించడం పట్ల నిర్వాహకులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొనడంతో పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి జేపీ దర్గా నుంచి గయాస్, మెల్లగూడ మాజీ ఉపసర్పంచ్ ఏ. వేణు నాయక్, బాక్స్ క్రికెట్ మైదానం యజమాని జహీర్, తెలంగాణ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంత్ నాయక్ తదితరులు అతిథులుగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఫ్లయింగ్ టెన్నిస్ క్రీడకు దక్షిణ భారతదేశంలో మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్టీఐలు దాఖలు చేస్తున్నా.. చర్యలు ఎక్కడ

**పాఠశాలల భద్రతపై అధికారుల మౌనం ఎందుకు?**
**అనుమతులు, ఫైర్ సేఫ్టీ, గుర్తింపు, ఉపాధ్యాయుల అర్హతలపై వరుస ఫిర్యాదులు.. ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తున్నారా**


**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : ఆగస్టు 31**
మెద్చల్--మల్కాజిగిరి జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో అనుమతులు, అగ్నిమాపక భద్రత, పాఠశాల గుర్తింపు, ఉపాధ్యాయుల అర్హతలు, పార్కింగ్, తరగతుల నిర్వహణ, పాఠశాల మార్పిడి అనుమతులు తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సమాచారం కోరుతూ ఫిర్యాదులు, దరఖాస్తులు అందుతున్నప్పటికీ.. సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వ్యక్తమవు తున్నాయి. పిల్లల భద్రతకు సంబంధించిన అంశాల్లో ఫిర్యాదులు వచ్చిన వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించాల్సిన అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారన్న ప్రశ్నలు తల్లిదండ్రుల్లో తలెత్తుతున్నాయి.

**నాలుగు నెలలైనా రాజధాని పాఠశాలపై స్పష్టత ఏదీ**
కూకట్‌పల్లి మండల పరిధిలోని రాజధాని ఉన్నత పాఠశాలకు సంబంధించి పలు అంశాలపై ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినట్లు తెలుస్తోంది. దరఖాస్తు చేసి నాలుగు నెలలకు పైగా గడిచినా.. సంబంధిత అధికారులు ఏం పరిశీలించారు? ఏమైనా చర్యలు తీసుకున్నారా? తీసుకుంటే వాటి వివరాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. చిన్నారుల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచడం సమంజసమేనా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**గజులరామారంలో తరగతుల అనుమతులపై సందేహాలు**
గజులరామారం ప్రాంతంలోని రాజధాని ది స్ప్రౌట్ పాఠశాలకు సంబంధించి అనుమతులు, తరగతుల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాఠశాల ప్రదర్శన పలకపై వేర్వేరు తరగతుల పరిధిని సూచించినట్లు సమాచారం. అసలు విద్యాశాఖ నుంచి పాఠశాలకు ఏ తరగతుల వరకు గుర్తింపు ఉంది? అనుమతించిన తరగతులకే బోధన జరుగుతోందా? అనే అంశాలను అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**వశిష్ట విద్యాలయంపై ఆర్టీఐ సమాధానం ఏంటి**
బాలానగర్ మండలం ఫతేనగర్‌లోని వశిష్ట విద్యాలయం విషయంలోనూ పాఠశాల గుర్తింపు, నిర్వహణ తదితర అంశాలపై ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. ఆర్టీఐ పరిధిపై పాఠశాల యాజమాన్యం చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో.. పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉంది? నిర్వహణ సంస్థ వివరాలు ఏమిటి? పాఠశాల ఉపయోగిస్తున్న పేరుకు అధికారిక అనుమతి ఉందా? వంటి అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సి ఉంది.




**ఒక పాఠశాలపై చర్యలు.. మరికొన్నింటిపై మౌనం ఎందుకు**
జిల్లాలోని పలు పాఠశాలలపై ఫైర్ సేఫ్టీ, భవన అనుమతులు, గుర్తింపు, పార్కింగ్, ఉపాధ్యాయుల అర్హతలు వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో.. అన్ని పాఠశాలలపై సమానంగా తనిఖీలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక పాఠశాలపై చర్యలు తీసుకున్న తర్వాత తిరిగి నిర్వహణకు అనుమతి ఇచ్చినట్లయితే.. అందుకు సంబంధించిన కారణాలు, నిబంధనలు, అధికారిక అనుమతులను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**పూర్ణిమ విద్యా నికేతన్ ఘటనపై సమాధానాలేవీ**
షాపూర్‌నగర్‌లోని పూర్ణిమ విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారిపై దాడి జరిగినట్లు గతంలో ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఘటనపై చర్యలు తీసుకున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ, కొద్ది రోజులకే పాఠశాల తిరిగి ప్రారంభమైన అంశంపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. పాఠశాల పునఃప్రారంభానికి ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారు? భద్రతా ప్రమాణాలను పరిశీలించారా? విచారణ పరిస్థితి ఏమిటి అన్న వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది.

**దీప్ రూట్స్ పాఠశాలపై భద్రతా ప్రశ్నలు**
కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని దీప్ రూట్స్ ఉన్నత పాఠశాలకు సంబంధించి అగ్నిమాపక అనుమతి, పార్కింగ్, నిర్వహణ పత్రాలు, పాఠశాల మార్పిడి అనుమతి వంటి అంశాలపై ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. ఈ అంశాలపై అధికారుల తనిఖీల్లో ఏం తేలిందో, పాఠశాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయో లేదో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**విశాఖ ఘటనతోనైనా కళ్లు తెరుస్తారా**
ఇటీవల విశాఖపట్నంలో ఉపాధ్యాయుడి ప్రవర్తనకు సంబంధించిన ఘటనలో ఆరేళ్ల బాలుడు మృతి చెందిన విషయం పాఠశాలల్లో చిన్నారుల భద్రతపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ప్రవర్తన, విద్యార్థులపై పర్యవేక్షణ, యాజమాన్యాల బాధ్యత వంటి అంశాలపై కఠినమైన పర్యవేక్షణ అవసరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




With reference to your application cited, it is informed that the copies of the documents/information sought at Point Nos. 1 to 5 are enclosed herewith.

In respect of the information sought at Point Nos. 6 to 9, you are requested to approach the District Educational Officer, Medchal-Malkajgiri District, for obtaining the relevant documents and information.

Accordingly, your application is hereby disposed off.

Encl as Above

Public Information Officer,
O/o Regional Joint Director,
of School Education, Hyderabad

**ప్రమాదం తర్వాత చర్యలా.. ముందస్తు పర్యవేక్షణ ఎక్కడ**
ఫిర్యాదు వచ్చిన తర్వాత విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించడం, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం సంబంధిత శాఖల బాధ్యత. అయితే ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే లోపాలను గుర్తించి సరిదిద్దడం మరింత కీలకమని తల్లిదండ్రులు అంటున్నారు.

**సమగ్ర తనిఖీలు ఎప్పుడు**
మెద్చల్--మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ, అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, స్థానిక సంస్థలు సమన్వయంతో సమగ్ర తనిఖీలు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.
పాఠశాల గుర్తింపు, అనుమతించిన తరగతులు, ఫైర్ సేఫ్టీ, భవన అనుమతులు, పార్కింగ్, ఉపాధ్యాయుల అర్హతలు, పాఠశాల మార్పిడి అనుమతులు, విద్యార్థుల భద్రతా నిబంధనలు తదితర అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

**"మరో విషాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు.. ముందే మేల్కొనాలి"**
చిన్నారుల ప్రాణాలతో ముడిపడిన పాఠశాల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్టీఐలు, ఫిర్యాదులు, ప్రజల నుంచి అందుతున్న సమాచారాన్ని కేవలం దస్త్రాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అంశాలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఫీజు బకాయిలపై బీజేపీ యువమోర్చా నిరసన



**"40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా**
**రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, ఆగస్టు 31:**
విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవీ) ఆధ్వర్యంలో "ఫీజు బకాయి--బీజేపీ లడాయి" పేరుతో ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ చౌరస్తా వద్ద మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు అందక విద్యార్థులు, వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు ఊరట కల్పించాలని కోరారు.
నిరసన దీక్షలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్, వేణు, మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మి, మాధురి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా సర్ ఇన్‌చార్జ్ నందనం దివాకర్, పార్లమెంట్ మాజీ కన్వీనర్ ఆర్.కే. శ్రీనివాస్, ఉప్పల్ సర్ కన్వీనర్ గోపాల్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, గిరిజన మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ నాయక్‌తో పాటు రాజా సదానందం, కృష్ణారెడ్డి, కట్టా కుమార్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని బి జె వై ఎమ్ నాయకులు శ్రీనాథ్, శ్యామ్, పృథ్వి, ఆదిత్య డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఆలస్యం చేయకుండా( పి ఎ సి ఎస్) లకు ఎన్నికలు నిర్వహించాలి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం.



**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 31 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లా, జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల( పి ఎ సి ఎస్ )కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రైతులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. నామినేటెడ్ కమిటీలను నియమించకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. పట్న మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ వారి ఆధ్వర్యంలో రైతులు సోమవారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ పాండును కలిసి వినతిపత్రం సమర్పించారు.( పిఏసిఎస్) లకు ఎన్నికలు నిర్వహించడం ద్వారా రైతులకు మరింత ప్రాతినిధ్యం, సహకార సంఘాల నిర్వహణలో పారదర్శకత ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు.

## దళితులపై వివక్షత ఎందుకు...

**చట్టాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి...**
**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలం బెలుంగుహల ఆవరణలో ఉన్న గెస్ట్ హౌస్ లో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దళితుల పట్ల ఎందుకు వివక్షత చూపిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడైనా దళితుల పట్ల వివక్షత లేకుండా చూడాలని ప్రభుత్వం చట్టాలను ఏర్పాటు చేసింది. ఈ చట్టాలపై గ్రామాలలో ఉన్న ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ నుండి మొదలుకొని రాష్ట్రపతి వరకు దళితుల పట్ల వివక్షత చూపిస్తున్నారని దండు వీరయ్య మాదిగ పేర్కొన్నారు. ఈనెల 11న విజయవాడలో జరిగే బహిరంగ సభకు మాదిగ పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం

**హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లో ఎండగడతాం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**
**కుత్బుల్లాపూర్‌లో విస్తృత స్థాయి సమావేశం..**
**సెప్టెంబర్ 1 నుంచి వరుస నిరసన కార్యక్రమాలు**

తెలుగు జ్యోతి న్యూస్
**కుత్బుల్లాపూర్, ఆగస్టు 31:**





కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలపై ఆదివారం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీల అమలు, నియోజకవర్గంలోని పెండింగ్ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అనేకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తూ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలను కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలు తీరును ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**సెప్టెంబర్ 1 నుంచి వరుస కార్యక్రమాలు**

బీఆర్ఎస్ ప్రకటించిన కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 1న తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై 'ఛార్జ్‌షీట్' విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 2న నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీల అమలుపై ధర్నాలు నిర్వహించి ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ చేయనున్నారు. సెప్టెంబర్ 3న రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర అంశాలపై రైతులతో సమావేశాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 4న మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం తదితర హామీల అమలుపై మహిళలతో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 5న నిరుద్యోగులు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ తదితర సమస్యలపై ధర్నాలు, ఆందోళనలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాలు సమర్పించడంతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమస్యలకు మద్దతుగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

**పార్టీ శ్రేణులకు పిలుపు**

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల జోన్ అండర్-14 క్రికెట్ జట్టుకు అసద్ ఎంపిక

**రేవతి పాఠశాల విద్యార్థి బ్యాటింగ్ ప్రతిభకు గుర్తింపు**
**త్వరలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో పాల్గొననున్న అసద్**
**ప్రముఖుల అభినందనలు**

**తెలుగుజ్యోతి శంకర్‌పల్లి, ఆగస్టు 31:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఎంపికల్లో చేవెళ్ల జోన్ అండర్-14 క్రికెట్ జట్టుకు శంకర్‌పల్లి రేవతి పాఠశాల విద్యార్థి ఎండీ అసద్ ఎంపికయ్యారు. రేవతి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అసద్ తన ప్రతిభావంతమైన బ్యాటింగ్‌తో జట్టు ఎంపికలో చోటు దక్కించుకున్నట్లు గేమ్స్ ఇన్‌చార్జి అరుంధతి తెలిపారు. ఈ ఎంపికల్లో శంకర్‌పల్లి, చేవెళ్ల మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పోటీ పడ్డారు. ఎంపికైన చేవెళ్ల జోన్ అండర్-14 జట్టు త్వరలో జరిగే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. అసద్ శంకర్‌పల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎండీ జీలాని పాషా కుమారుడు. భవిష్యత్‌లో మరింతగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తానని ఈ సందర్భంగా అసద్ తెలిపారు. అసద్ ఎంపికపై టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా, రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.





## అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా



**ఏసీపీ ప్రసాద్ నేతృత్వంలో... వైఎస్ఆర్ కాలనీలో అక్రమ స్లాబ్ కూల్చివేత**
**అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు.. కఠిన చర్యలు తప్పవు**

**బొల్లారం: ఆగస్టు 31 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

అక్రమ నిర్మాణాలపై సి.ఎం.సి. అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు చేపడుతున్న చర్యలు అక్రమ నిర్మాణదారుల్లో కలవరం రేపుతున్నాయి. బొల్లారం డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీలో అనుమతులకు విరుద్ధంగా సుమారు 75 గజాల విస్తీర్ణంలో నిర్మించిన అక్రమ స్లాబ్ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేశారు. సి.ఎం.సి. కమిషనర్ సృజన, ఏసీపీ ప్రసాద్, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు ఏసీపీ టౌన్ ప్లానింగ్ ప్రసాద్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది కూల్చివేత చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాన్ని తొలగించే ప్రక్రియను అధికారులు పర్యవేక్షించారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరించకుండా చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ముందడుగు వేస్తున్నారని స్థానికులు అభినందిస్తున్నారు. ముఖ్యంగా ఏసీపీ ప్రసాద్ నేతృత్వంలో జరుగుతున్న తనిఖీలు, కూల్చివేత చర్యలు అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే దిశగా సాగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేస్తూ.. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి నిర్మాణమైనా నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా భవన నిర్మాణాలకు ముందు తప్పనిసరిగా అనుమతులు పొందాలని, నిబంధనలను పాటించాలని సూచించారు. "అక్రమ నిర్మాణం నా దృష్టికి వస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదు. అనుమతులు లేకుండా లేదా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే వాటిని తొలగించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అనే స్పష్టమైన వైఖరితో అధికారులు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. వైఎస్ఆర్ కాలనీలో చేపట్టిన ఈ కూల్చివేత చర్యతో అక్రమ నిర్మాణాలపై అధికారుల నిఘా మరింత పెరిగిందనే సంకేతాలు వెలువడ్డాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా టౌన్ ప్లానింగ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది వినయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరితో మహిళ ఎఫైర్..
## కారుతో ఢీకొట్టి ఓ వ్యక్తి దారుణ హత్య..

**ఖమ్మం :** ఒకే మహిళతో ఇద్దరు వ్యక్తులు అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యవహారం తీవ్ర విషాదానికి కారణమైంది. కుటుంబాల మధ్య ఘర్షణకు దారితీసింది. మౌలానా (42), ఇస్మాయిల్ అనే ఇద్దరు వ్యక్తులు ఒకే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఆమె జోలికి నువ్వు రావొద్దు అంటే నువ్వే ఆమెను వదిలెయ్ అంటూ వారిద్దరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మౌలానాపై తీవ్ర పగ పెంచుకున్న ఇస్మాయిల్, అతడిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ వేశాడు. తన ప్లాన్‌లో భాగంగా ఇస్మాయిల్ తన కారుతో మౌలానాను ఢీకొట్టి అత్యంత దారుణంగా హత్య చేశాడు. మౌలానా మృతి చెందాడనే వార్త తెలియడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. హత్యకు పాల్పడిన ఇస్మాయిల్ ఇంటికి వెళ్లిన మౌలానా కుటుంబ సభ్యులు

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ పోరుబాట





సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ఏడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరుబాటకు సిద్ధమైంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు 'కాంగ్రెస్ 1000 రోజుల పాలన -- 420 మోసాలు' పేరుతో సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఏడు రోజుల నిరసన కార్యక్రమాలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏడు రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల నిర్వహణపై నాయకుల నుంచి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్ర గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఏడు రోజుల కార్యక్రమాల కార్యాచరణను నాయకులకు వివరించారు.

**ప్రజల తరఫున పోరాడే సమయం ఆసన్నమైంది: చింతా ప్రభాకర్**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల విధ్వంసక పాలనపై ప్రజల తరఫున పోరాడే సమయం ఆసన్నమైంది. అరచేతిలో వైకుంఠం చూపించినట్లు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది" అని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కొనసాగించడంతో పాటు అదనంగా మరిన్ని ప్రయోజనాలు అందిస్తామని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఏడు రోజుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ' బాకీ కార్డులు ' రూపంలో కాంగ్రెస్ హామీలను ప్రతి గడపగడపకు చేరవేయాలని పిలుపునిచ్చారు. "రానున్నది మన ప్రభుత్వమే. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, కేసీఆర్ పాలన రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో ఉన్న లోటుపాట్లు మళ్లీ జరగకుండా చూసుకోవాలి" అని చింతా ప్రభాకర్ అన్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా తన గెలుపు కోసం పార్టీ అభ్యర్థులను గెలిపించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజల రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. "నేను ఉద్దేశపూర్వకంగా ఎవరికీ పొరపాటు చేయాలని, ఎవరికైనా నష్టం లేదా కష్టం కలిగించాలని భావించే వ్యక్తిని కాదు. క్షేత్రస్థాయి నుంచి రాజకీయాల్లో, జీవితంలో పైకి వచ్చిన వ్యక్తిని. జీవితంలో నేను ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నానో నాకు తెలుసు. అలాంటి అవమానాలు ఎవరికీ జరగకూడదని నేను భావిస్తాను" అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.

**బాకీ కార్డులను గడపగడపకు చేర్చాలి: చంద్ర గౌడ్**

నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్ర గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ 'బాకీ కార్డులు' ప్రతి గడపగడపకు అందించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అద్భుతంగా పనిచేశారని అభినందించారు. అదే స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా, అందరి భాగస్వామ్యంతో వారం రోజుల పాటు కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని, ఏడు రోజుల కార్యక్రమాల నిర్వహణలో సంగారెడ్డి జిల్లా ఆదర్శంగా నిలవాలని చంద్ర గౌడ్ అన్నారు.

**బీఆర్ఎస్ ఏడు రోజుల నిరసన కార్యక్రమాల వివరాలు**

సెప్టెంబర్ 2: తెలంగాణ భవన్‌లో లోగో ఆవిష్కరణ, ఏడు రోజుల కార్యక్రమాల ప్రారంభం, సాయంత్రం 6 గంటలకు ప్రెస్‌మీట్. నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధర్నాలు, బాకీ కార్డుల పంపిణీ, 420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 3: వ్యవసాయ రంగ విధ్వంసం, నీటిపారుదల, విద్యుత్, యూరియా, రైతు బీమా తదితర అంశాలపై రైతు సదస్సులు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 4: వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సులు నిర్వహిస్తారు. మహిళలకు రూ.2,500, కేసీఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తులం బంగారం తదితర హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 5: విద్యార్థులు, యువతకు సంబంధించిన సమస్యలపై కార్యక్రమాలు చేపడతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ తదితర హామీల అమలును కోరుతూ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాలన్న హామీని కూడా ఈ కార్యక్రమాల్లో ప్రస్తావించనున్నారు. సెప్టెంబర్ 6: పల్లెల విధ్వంసం, పట్టణాలు--గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, పట్టించుకోని పారిశుద్ధ్య పరిస్థితులకు నిరసనగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7: జిల్లా, మండల ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలుపై వినతిపత్రాలు సమర్పించనున్నారు. సెప్టెంబర్ 8: జిల్లా కేంద్రంలో ఏడు రోజుల కార్యక్రమాలపై ప్రెస్‌మీట్ నిర్వహించి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించనున్నారు. సెప్టెంబర్ 10: ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు నిర్వహించే నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించనున్నారు. ఈ సమావేశంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, సీనియర్ నాయకులు హకీమ్, డాక్టర్ శ్రీహరి, మాజీ జడ్పీటీసీలు మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కిడ్నాప్ కేసును ఛేదించిన పటాన్‌చెరు పోలీసులు..

**అర్ధరాత్రి గుడిసెలోకి చొరబడి తల్లిదండ్రులపై దాడి..**
**బాలికను బలవంతంగా తీసుకెళ్లిన నిందితులు**
**వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. బాలికను సురక్షితంగా గుర్తించి భరోసా సెంటర్‌కు తరలింపు**
**ప్రధాన నిందితుడి కోసం రెండు ప్రత్యేక బృందాల ఏర్పాటు..**
**త్వరలో అరెస్ట్ చేస్తామని ఇన్‌స్పెక్టర్ వెల్లడి**

**పటాన్‌చెరు, ఆగస్టు 31:**

పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామ శివారులో ఉన్న సాయి దర్శన్ కాలనీలో 17 ఏళ్ల మైనర్ బాలిక కిడ్నాప్‌కు గురైన ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి బాలికను సురక్షితంగా గుర్తించారు. బాలికను రక్షించిన పోలీసులు ఆమెను భరోసా సెంటర్‌కు తరలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించి నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు ముమ్మరం చేసినట్లు పటాన్‌చెరు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి దాడిపోలీసుల వివరాల ప్రకారం.. పోచారం గ్రామ శివారులోని సాయి దర్శన్ కాలనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న కుటుంబం అక్కడి గుడిసెలో నివాసం ఉంటోంది. అదే కుటుంబానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికను లక్ష్యంగా చేసుకున్న రామేశ్వరం మండలంలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన మహ్మద్ అలీమ్ పాషా (24), తన స్నేహితులైన ముద్దం రాజు, వడ్డే రాజేష్‌లతో కలిసి ఆగస్టు 30/31వ తేదీ అర్ధరాత్రి బాలిక కుటుంబం నివసిస్తున్న గుడిసె వద్దకు వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.నిందితులు ఇంట్లోకి చొరబడి బాలిక తల్లిదండ్రులపై కట్టెలు, బీర్ సీసాలతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బాలిక చిన్న చెల్లెలిపై కూడా దాడి చేసినట్లు ఫిర్యాదులో వెల్లడైంది. అనంతరం మైనర్ బాలికను బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

**సమాచారం అందిన వెంటనే పోలీసుల రంగప్రవేశం**

బాలిక కిడ్నాప్ అయినట్లు సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆలస్యం చేయకుండా దర్యాప్తు ప్రారంభించి, బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలీసులు చేపట్టిన వేగవంతమైన దర్యాప్తులో బాలిక ఆచూకీని గుర్తించి ఆమెను సురక్షితంగా రక్షించారు.రక్షించిన అనంతరం బాలికను భద్రత, మానసిక సహాయం మరియు అవసరమైన సంరక్షణ కోసం భరోసా సెంటర్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.విచారణలో సంచలన విషయాలుపోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ప్రధాన నిందితుడు మహ్మద్ అలీమ్ పాషా మైనర్ బాలికను మోసపూరితమైన మాటలతో నమ్మించి, ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు సమాచారం వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై బాలిక వాంగ్మూలం, వైద్యపరమైన ప్రక్రియలు, ఇతర ఆధారాలను పరిగణనలోకి తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. మైనర్ బాలికకు సంబంధించిన సున్నితమైన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. బాలిక గుర్తింపు, వ్యక్తిగత వివరాలు బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**నిందితుల కోసం రెండు ప్రత్యేక బృందాలు**

ఈ ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆచూకీ కోసం పటాన్‌చెరు పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితులు ఎక్కడ ఉన్నారనే దానిపై ప్రత్యేక దృష్టి సారించి గాలింపు కొనసాగిస్తున్నామని, త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మైనర్లపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు**

మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పటాన్‌చెరు పోలీసులు హెచ్చరించారు. బాలిక కిడ్నాప్ ఘటనలో ప్రతి అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నామని, నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మైనర్ బాలికను సురక్షితంగా గుర్తించి రక్షించడంలో పటాన్‌చెరు పోలీసులు చూపిన వేగవంతమైన స్పందనపై స్థానికంగా చర్చ జరుగుతోంది. బాలిక కుటుంబానికి న్యాయం జరిగేలా నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు ఇరుగు నవీన్, కటకం రత్నాకర్‌కు ఘన సత్కారం...

**గత 8 ఏళ్లుగా ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిరంతర రక్తదాన శిబిరాలు...**
**ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్ ఐ కామరాజు ప్రశంసలు...**

**ఖమ్మం ఆగస్టు 31 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు బోనకల్ ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో గత 8 ఏళ్లుగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు,సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని డీసీపీ విజయ్ బాబు కొనియాడారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, సంస్థ వ్యవస్థాపకురాలు అనిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు ఇరుగు నవీన్, కటకం రత్నాకర్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్,ఆర్ఐ కామరాజు పాల్గొని సొసైటీ సేవలను అభినందించారు.



**ప్రెగ్నెన్సీ సమయంలో (హిమోగ్లోబిన్) పరీక్ష తప్పనిసరి: ఇరుగు నవీన్....**

సత్కారం అందుకున్న అనంతరం ఆశ్రయ సేవా సొసైటీ నిర్వాహకులు నవీన్ మాట్లాడుతూ ?జీవన మనుగడకు రక్తే ప్రాణాధారం తలసేమియా అనేది ప్రాణాంతక వ్యాధి అని, కేవలం క్రమం తప్పకుండా రక్తం ఎక్కించడం ద్వారానే ఆ చిన్నారుల జీవన మనుగడ సాధ్యమవుతుం దని తెలిపారు.ప్రతి ఒక్కరూ వివాహానికి ముందు మరియు ప్రెగ్నెన్సీ సమయంలో తప్పనిసరిగా (హిమోగ్లోబిన్) పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు.తమ సంస్థ పిలుపు మేరకు రక్తదాన శిబిరాల్లో పాల్గొని ప్రాణదానం చేస్తున్న రక్తదాతలందరికీ ఈ సత్కారాలు, అభినందనలు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. బోనకల్ మండలంలో ఎన్నో ఏళ్లుగా నిరంతరాయంగా రక్తదాన శిబిరాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆశ్రయ సేవా సొసైటీ సభ్యులను పలువురు రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

# సాఫిట్‌తో గ్రామాభివృద్ధి సాధ్యం: సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య...

**చింతకాని ఖమ్మం జిల్లా ఆగస్టు 31 తెలుగు జ్యోతి ప్రతినిధి;**




చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 'సాఫిట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాతర్లపాడులో 'సాఫిట్' కార్యక్రమం ప్రయోజనాలను వివరించిన సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందుబాటులోకి తెస్తోందని సర్పంచ్ లక్ష్మి అచ్చయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను ఉపయోగించుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి శాశ్వత పరిష్కారానికి పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ప్రజల భాగస్వామ్యం, సహకారం ఉంటేనే గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగలమని సర్పంచ్ పేర్కొన్నారు. సాఫిట్ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా అధికారులు, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన రైతు ఓబినబోయిన వీరబాబు తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని కొనియాడారు. ఇటువంటి మంచి అవకాశాలను గ్రామ ప్రజలందరూ స్ఫూర్తిగా తీసుకుని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు మండేపూడి రామారావు, వార్డు మెంబర్ వీరబాబుతో పాటు పలువురు గ్రామ పురప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలను ఎందుకు అడ్డుకోవడం లేదు.. --- మిద్దెల మల్లారెడ్డి

**ఉన్నతాధికారులకు అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా..**
**అంజయ్యనగర్‌లోనే అక్రమ కట్టడాలు కనిపిస్తున్నాయా.**
**ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు కాదు.. ముందుగానే నివారించాలి**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగస్టు 31:**



అయ్యప్ప సొసైటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ భవన నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మిద్దెల మల్లారెడ్డి ఆరోపించారు. అంజయ్యనగర్‌లో మాత్రమే అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నాయా.. అయ్యప్ప సొసైటీలో కొనసాగుతున్న నిర్మాణాలు ఉన్నతాధికారుల దృష్టికి రావడం లేదా.. అని ప్రశ్నించారు.ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కంటే, ప్రమాదాలు జరగకముందే వాటిని గుర్తించి నివారించే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముందస్తుగా ప్రమాదాలను పసిగట్టి నివారించినప్పుడే అధికారుల పనితీరుపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్, సిఎంసి కమిషనర్ సృజన ఈ అంశంపై దృష్టి సారించాలని మల్లారెడ్డి కోరారు. చిన్న స్థలాల్లో అనుమతులు లేవనే కారణంతో నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న అధికారులు, అయ్యప్ప సొసైటీలో భారీ స్థలాల్లో సెల్లార్లతో పాటు పది అంతస్తుల వరకు కొనసాగుతున్న నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సిఎంసి కార్యాలయం పరిసరాల్లోనే దాదాపు 500 నుంచి 4,000 గజాల స్థలాల్లో భారీ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అనుమతులు లేని అక్రమ భవన నిర్మాణాలపై అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.మాదాపూర్ డివిజన్‌కు చెందిన డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణకు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని మల్లారెడ్డి ఆరోపించారు. ఫిర్యాదుదారులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని కూడా ఆయన ఆరోపించారు.ఈరోజు ప్రజావాణిలో అయ్యప్ప సొసైటీ పరిధిలో సుమారు 70 నుంచి 80 వరకు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు, ప్లాట్ నంబర్లు, ఫోటోలు, ఇతర వివరాలతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని వారం రోజులలోపు అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించి, ఈ అంశాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని మల్లారెడ్డి హెచ్చరించారు.అలాగే అక్రమ నిర్మాణాల వద్ద నిర్మాణదారులను భయపెట్టి కొందరు కిందిస్థాయి అధికారులు, ప్రైవేటు వ్యక్తుల ద్వారా అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై కూడా ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్**
**ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి పదవీ విరమణ వేడుకకు హాజరైన సర్పంచ్‌లు**

**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 31 (తెలుగు జ్యోతి):**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ అన్నారు. షాబాద్ పరిధిలోని తాళ్లపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరం విష్ణువర్ధన్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. విష్ణువర్ధన్ రెడ్డి విద్యా రంగానికి, విద్యార్థుల అభ్యున్నతికి అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంతో పాటు సమాజానికి మంచి పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.పదవీ విరమణ పొందుతున్న విష్ణువర్ధన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, బహుమతి అందజేశారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేగూర్ ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్, తోటి ఉపాధ్యాయుడు దినేష్, మిత్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ మునిపల్లి అశోక్ రిటైర్మెంట్ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ యస్ నాయకులు చింత సాయినాథ్.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 31 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి జిల్లా, మునిపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో సేవలందించిన ఉపాధ్యాయులు అశోక్ రిటైర్మెంట్ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి తనయుడు, బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ అందించిన విద్యా సేవలను కొనియాడుతూ ఆయనకు శాలువాతో సత్కరించి రిటైర్మెంట్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని చింత సాయినాథ్ పేర్కొన్నారు. అశోక్ రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూకట్‌పల్లిలో కెపిహెచ్బి ఐరిస్ బిల్డింగ్ లో ఘనంగా "షీ డిజైనర్ స్టూడియో గ్రాండ్ ప్రారంభం





**మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, డిజైనర్ వేర్ అందిస్తుంది**

**కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 31 (తెలుగు జ్యోతి) :**

మహిళల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఫ్యాషన్, డిజైనర్ వేర్ అందించే "షీ డిజైనర్ స్టూడియో" గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం సోమవారం కూకట్‌పల్లిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, ప్రత్యేక అతిథి బండి లకుమ దేవి ముఖ్య అతిథులుగా హాజరై షీ డిజైనర్ స్టూడియో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మహిళలకు నూతన ఫ్యాషన్‌కు అనుగు ణంగా నాణ్యమైన డిజైనర్ దుస్తులు, వస్త్రాలు అందించేందుకు షీ డిజైనర్ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతం గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బాబు, గాదె శివ చౌదరి, రామారావు, రమణ, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# హరిత నిర్మాణాలే భవిష్యత్తుకు బాట...

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగష్టు 31:**

వార్త మిర్రర్ : పర్యావరణ హిత నిర్మాణాలను ప్రోత్సహించడంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ ) కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2003లో కేవలం 20 వేల చదరపు అడుగులతో ఒక్క భవనంతో మొదలైన ఐజీబీసీ ప్రస్థానం నేడు 20 వేలకు పైగా ప్రాజెక్టులు, 16.33 బిలియన్ చదరపు అడుగులకు విస్తరించడం గర్వకారణమన్నారు. గ్రీన్ బిల్డింగ్స్ వల్ల విద్యుత్ వినియోగం 50%, నీటి వినియోగం 40% తగ్గుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుస్థిర అభివృద్ధికి కట్టుబడి ఉందని, పునరుత్పాదక ఇంధనం, హరిత భవనాలను ప్రోత్సహిస్తామని భట్టి స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో హరిత నిర్మాణమే సాధారణ నిర్మాణంగా మారాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో






మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సిఐఐ ప్రెసిడెంట్ డిజిగ్నేట్ డా. సుచిత్రా ఎల్లా, గోద్రేజ్ గ్రూప్ చైర్మన్ జమ్షెద్ గోద్రేజ్, ఐజీబీసీ నేషనల్ చైర్మన్ సి. శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎ.ఆర్. ఉన్నికృష్ణన్ పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ కాదు.. బహుజన తెలంగాణ కావాలి







**ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పుల కోసమే ముందుకు వచ్చా**

**కాంగ్రెస్‌పై పోరాటం చేస్తూనే టీఆర్ఎస్ నిర్మాణం చేస్తాం**

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**తెలుగుజ్యోతి నిజామాబాద్ ఆగష్టు 31:**

తెలంగాణకు ఇప్పుడు కావాల్సింది బంగారు తెలంగాణ కాదని, బహుజన తెలంగాణ అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలన్న సంకల్పంతోనే తాను రాజకీయంగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించానని చెప్పారు.సోమవారం నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సాధించిన తర్వాత ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో కొందరి ఇళ్లకే ప్రయోజనం చేకూరిందని విమర్శించారు.ఏ తప్పు చేయకుండానే తనను జైలుకు పంపించారని, నాలుగేళ్ల పాటు ఈడీ, సీబీఐ విచారణలతో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ తన ధైర్యం సడలలేదని, దారి తప్పలేదని కవిత అన్నారు. బీఆర్ఎస్ నుంచి తనను నిర్దాక్షిణ్యంగా బయటకు పంపించారని ఆరోపించారు. నిజామాబాద్ ప్రజలే తనకు ధైర్యమని, గతంలో ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆశీర్వదించినట్లే ఇప్పుడు కూడా ఆదరించాలని కోరారు. సొంత గడ్డపై సొంత మనుషులను చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం సహా ఐదు కీలక అంశాలతో ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కూడా ఆమె తీవ్ర విమర్శలు చేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు నాయకులపై ఆరోపణలు చేస్తూ, ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌పై కూడా విమర్శలు చేసిన కవిత, పసుపు బోర్డు ద్వారా రైతులకు ఆశించిన ప్రయోజనం చేకూరలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన శ్రేణులు ముందుండి పోరాడతాయని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా చిన్నారి ఆద్విక తొలి పుట్టినరోజు వేడుకలు




**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**షాద్ నగర్ ప్రతినిధి జూన్ ఆగస్టు 31 (తెలుగు జ్యోతి)**

కొత్తూరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు జావాజీ మధుసూదన్ గౌడ్ కుమార్తె చిన్నారి ఆద్విక తొలి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు చిన్నారి ఆద్వికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.ఈ వేడుకలకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కొత్తూరు మండల్ బిజెపి అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కిస్మిస్, ముత్యాలు, పంచదార చిలకలతో అమ్మవారికి ప్రత్యేక దండ సమర్పణ



**భక్తిశ్రద్ధలతో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కానుక.. వరప్రసాద్--అమ్మాణి దంపతులకు ఘన సత్కారం**

**కూకట్ పల్లి, ఆగష్టు 31:(తెలుగు జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన వరప్రసాద్--అమ్మాణి దంపతులు అమ్మవారిపై తమకున్న భక్తిని చాటుకుంటూ ప్రత్యేకంగా తయారు చేసిన అందమైన దండను అమ్మవారికి భక్తిపూర్వకంగా సమర్పించారు. కిస్మిస్, ముత్యాలు, పంచదార చిలకలను వినూత్నంగా ఉపయోగించి ఎంతో కళాత్మకంగా రూపొందించిన ఈ ప్రత్యేక దండను అమ్మవారికి సమర్పించడం ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తితో, శ్రద్ధతో తయారు చేసిన ఈ దండను అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శివపురం రామయోగి వరప్రసాద్ అమ్మాణి దంపతులను అభినందించారు. అమ్మవారికి భక్తితో ప్రత్యేక దండను తయారు చేసి సమర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం దంపతులకు అమ్మవారి చీరను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శివపురం రామయోగి మాట్లాడుతూ.. భక్తులు తమ ఇష్టదైవానికి వివిధ రూపాల్లో కానుకలు సమర్పించడం ద్వారా తమ భక్తిని చాటుకుంటారని, ఇలాంటి భక్తి కార్యక్రమాలు ఆలయ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు. అమ్మవారికి ప్రత్యేక దండ సమర్పించిన వరప్రసాద్--అమ్మాణి దంపతులకు ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఆ దంపతుల కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## నర్సు శిరీష హత్య కేసు ఛేధించిన పోలీసులు

**హైదరాబాద్ :** నగరంలోని పహాడిషరీఫ్ పీఎస్ పరిధిలో జరిగిన నర్సు హత్య కేసును పోలీసులు ఛేదించారు. అత్యాచారం చేయడానికి నిందితుడు ప్రయత్నించడంతో ఆమె ప్రతిఘటించింది. ఈ క్రమంలో ఆమె కేకలు వేయకుంగా గొంతు నొక్కడంతో ప్రాణాలు కోల్పోయిందని పోలీసులు తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష అనే 21 ఏళ్ల యువతి తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. తండ్రి కొన్నాళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో, తల్లి రామలక్ష్మి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. చదువు పూర్తయ్యాక నర్సుగా చేరు చేరిన శిరీష, శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని తాను ఉంటున్న రూమ్‌కు వెళ్లిపోయింది. శనివారం మధ్యాహ్నం రూమ్‌మేట్ డ్యూటీ ముగించుకుని వచ్చి చూడగా, శిరీష తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. నిరుపేద కుటుంబంలో తల్లికి తోడుగా నిలిచి బాధ్యతలు చూస్తున్న సమయంలో ఆమె చనిపోవడంతో చౌటిగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రంగంలోకి దిగిన మహేశ్వరం పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించిన తరువాత కొందరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. బిహార్ రాష్ట్రం బెగుసరాయ్ జిల్లాకు చెందిన ఎండి సనావుల్లా ఖాన్ (34) తాను తప్పు చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. అతను తుక్కుగూడలోని శ్రీ భాగ్యలక్ష్మి బైక్ మెకానిక్ షాప్‌లో పనిచేస్తాడని కొందరు చెబుతుండగా, రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేస్తున్నాడని స్థానికులు చెబుతున్నారు.

# అనుమతులకు మించి నిర్మాణాలు.. టౌన్ ప్లానింగ్ అధికారుల కొరడా!!









మొద్దునిద్ర వీడాలి.. ధనదాహానికి చరమగీతం పాడాలి!
అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలి.. ఒత్తిళ్లకు తలొగ్గొద్దు!
గచ్చిబౌలి ఘటన తర్వాతే మేల్కొన్నారా?
అనుమతులకు మించి నిర్మాణాలు..
ఇన్నాళ్లూ అధికారులు ఏం చేశారు?
డ్రిల్లింగ్‌తో సరిపెట్టొద్దు.. అక్రమ కట్టడాల ఆనవాళ్లు లేకుండా కూల్చాలి!
రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా.. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం
ధనదాహానికి చెక్ పెట్టాలి..
టౌన్ ప్లానింగ్‌లో జవాబుదారీతనం పెంచాలి
వార్తలు వచ్చినా పట్టించుకోలేదు..
ప్రమాదం తర్వాతే అధికారుల హడావుడి!
అక్రమ నిర్మాణాలకు అండ ఎవరిది?
అధికారుల మౌనంపై స్థానికుల ఆగ్రహం
చట్టం ముందు అందరూ సమానమే..
అక్రమ నిర్మాణాలపై నిరంతర చర్యలు చేపట్టాలి
మొద్దునిద్ర వీడాలి.. ధనదాహానికి చరమగీతం పాడాలి

**తెలుగు జ్యోతి న్యూస్ గాజులరామారం: ఆగస్టు 31**

గాజులరామారం సర్కిల్ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా, నిబంధనలకు మించి చేపట్టిన నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎట్టకేలకు కొరడా ఝుళిపిస్తున్నారు. మహదేవపురం డివిజన్‌లోని దేవేందర్‌నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో అనుమతులకు మించి నిర్మించిన అదనపు అంతస్తులపై డ్రిల్లింగ్ మిషన్లతో డెమోలేషన్ చర్యలు చేపట్టడం ప్రారంభించారు.అయితే.. ఇన్నాళ్లూ మొద్దునిద్రలో ఉన్న యంత్రాంగం ఇప్పుడు మాత్రమే ఎందుకు మేల్కొంది? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై గతంలోనే పలు వార్త కథనాలు వెలువడినా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**డ్రిల్లింగ్‌తో సరిపెడితే ప్రయోజనం ఏమిటి**

అనుమతులకు మించి నిర్మించిన భవనాల స్లాబులను డ్రిల్లింగ్ మిషన్లతో తొలగిస్తున్న అధికారులు.. కాంక్రీట్‌ను మాత్రమే తొలగించి, ఇనుప కడ్డీలను అలాగే వదిలేస్తే భవిష్యత్తులో అదే ప్రాంతంలో తిరిగి నిర్మాణం చేపట్టే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేవలం కంటి తుడుపు చర్యలు కాకుండా.. అక్రమ నిర్మాణం తిరిగి తలెత్తకుండా కాంక్రీట్‌తో పాటు ఇనుప కడ్డీలను కూడా పూర్తిగా తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**వార్తలు వచ్చినా.. స్పందన ఎందుకు లేదు?**

అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నాయంటూ గతంలోనే పలు సందర్భాల్లో వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణం జరుగుతున్న సమయంలోనే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజల ఫిర్యాదులు, మీడియా కథనాలు పట్టించుకోకుండా.. ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చిన తర్వాతే కదిలే పరిస్థితి ఎందుకు ఏర్పడింది అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**గచ్చిబౌలి ఘటన తర్వాతే మేల్కొన్నారా**

గచ్చిబౌలిలో నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలిన ఘటన నేపథ్యంలో నిర్మాణాల భద్రత, అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలపై ఉన్నతాధికారులు దృష్టి సారించిన నేపథ్యంలోనే స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి దిగారా? అన్న చర్చ జరుగుతోంది.ప్రమాదం జరిగిన తర్వాతే చర్యలు తీసుకోవడం కంటే.. ప్రమాదాలు జరగకముందే అక్రమ నిర్మాణాలను గుర్తించి అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రజలు నిలదీస్తున్నారు.

**ధనదాహానికి.. రాజకీయ ఒత్తిళ్లకు లొంగొద్దు!**

అక్రమ నిర్మాణాల వెనుక ఎవరు ఉన్నా.. ఎంతటి రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా.. అధికారులు చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. ధనదాహానికి లొంగకుండా.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. నిబంధనలు ఉల్లంఘించిన ప్రతి నిర్మాణంపై ఒకే రకమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అధికారులపై ఆరోపణలు రావడానికి అవకాశం లేకుండా పారదర్శకంగా వ్యవహరించడంతో పాటు, అక్రమ నిర్మాణాలకు సహకరించినట్లు తేలితే సంబంధిత అధికారులపైనా బాధ్యత నిర్ణయించాలని వారు కోరుతున్నారు.

**కూల్చివేత తర్వాత మళ్లీ నిర్మాణం జరగకుండా చర్యలేవీ**

డెమోలేషన్ చేపట్టిన ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు. కేవలం నిర్మాణాన్ని కొంతమేర తొలగించి చేతులు దులుపుకుంటే.. కొద్ది రోజుల తర్వాత అదే స్థలంలో తిరిగి నిర్మాణం జరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అందువల్ల పూర్తిస్థాయి డెమోలేషన్‌తో పాటు తిరిగి నిర్మాణం జరగకుండా కఠినమైన పర్యవేక్షణ, చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇకనైనా నిరంతర చర్యలు ఉంటాయా**

గాజులరామారం సర్కిల్ పరిధిలో ప్రారంభమైన డెమోలేషన్ చర్యలు కేవలం ఉన్నతాధికారుల ఆదేశాలకే పరిమితం కాకుండా.. నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయా అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో అక్రమ నిర్మాణాలను గుర్తించి, అనుమతులకు మించి నిర్మించిన ప్రతి అంతస్తుపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మొద్దునిద్ర నుంచి లేచిన యంత్రాంగం ఇకపై మళ్లీ నిద్రపోకుండా.. ధనదాహం, రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

## కానిస్టేబుల్ బలవన్మరణం...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రేమ విఫలమవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.వివరాల్లోకి వెళితే.. తిరుమలనగర్‌లో నివసించే నిభాష్ (25) పెట్లబుర్జులో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా అతను ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలని భావించిన నిభాష్‌కు యువతి కుటుంబ సభ్యుల నుంచి నిరాకరణ ఎదురైంది. వారు వారి పెళ్లికి అంగీకరించకపోవడంతో నిభాష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు.ఈ క్రమంలోనే రాత్రి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే, ఆత్మహత్య చేసుకునే ముందు ఈ విషయాన్ని తన స్నేహితులకు వాట్సాప్ ద్వారా తెలియజేశాడు. ఉదయం అతని స్నేహితులు ఇంటికి వచ్చి చూడగా, నిభాష్ విగతజీవిగా వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రేమ వ్యవహారమే ఈ ఆత్మహత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు

**క్షుద్రపూజల నెపంతో వ్యక్తి హత్య**

హైదరాబాద్ నగరంలో మరో ఘోరం వెలుగుచూసింది. క్షుద్రపూజలు చేస్తున్నాడనే అనుమానంతో 55 ఏళ్ల వ్యక్తిని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. చంపాపేట పరిధిలోని గుండాల షా బాబా రోడ్డులో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని మెహబూబ్ అలీ సాహెబ్ అలియాస్ ఉమర్‌గా పోలీసులు గుర్తించారు.ఈ హత్యపై సమాచారం అందుకున్న ఫలక్‌నుమా పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు లోతైన దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సోమవారం పోస్టుమార్టం ప్రక్రియ ముగిసిన అనంతరం భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.ఈ ఘటనపై ఎంఐఎం నేతలు తీవ్రంగా స్పందించారు. మృతుడి సోదరుడిని, ఇతర కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ జావేద్ అలీ, సీఐలతో సమావేశమై చర్చించారు. ఈ హత్యలో ప్రమేయం ఉన్న నలుగురు నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా దర్యాప్తును పారదర్శకంగా చేపట్టాలని, సాక్షులకు రక్షణ కల్పించాలని కోరారు. నగరంలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్ :** నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు యత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ నేతలు తమ ఆందోళనలో భాగంగా ఒక్కసారిగా బీజేపీ ఆఫీసు ముట్టడికి యత్నించారు. నిరసనలో భాగంగా కార్యకర్తలు కాంగ్రెస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బీజేపీ ఆఫీస్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ఆందోళనకారులు డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. ఆపై బీజేపీ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటనే అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం మొదలై, తోపులాట జరగడంతో అక్కడ కొద్దిసేపు హైటెన్షన్ వాతావరణం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కొందరు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

## ఉపాధి హామీ మొక్కల పంపిణీలో అక్రమ వసూళ్లపై విచారణ

**లబ్ధిదారులకు వసూలు చేసిన నగదు తిరిగి అందజేత**

**ఇకపై అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక**

**చింతపల్లి:** ఉపాధి హామీ పథకం కింద మొక్కల పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల నుంచి అక్రమంగా నగదు వసూలు చేశారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ పరిధిలోని చెరపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది.అక్రమ వసూళ్లపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీడీ. ఆర్ వెంకటరావు. ఏపీవో రాంప్రసాద్.ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. విచారణలో లబ్ధిదారుల నుంచి నగదు తీసుకున్న విషయం వాస్తవమేనని నిర్ధారణ కావడంతో, వసూలు చేసిన నగదును సంబంధిత లబ్ధిదారులకు పెద్దలు, సమక్షంలో గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి నిరుద్యోగుల సంఘం కో కన్వీనర్ డి కుర్మారావు (రాజు) పిసా కమిటీ సెక్రటరీ ప్రసాద్ వార్డ్ నెంబర్ బి వెంకట్ గ్రామ పెద్దలు డి రాంబాబు నూకరాజు తదితరుల సమక్షంలో నగదును లబ్ధిదారులకు తిరిగి అందజేశారు.ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, మొక్కల పంపిణీ తదితర కార్యక్రమాల్లో లబ్ధిదారుల నుంచి ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిగా అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ కే. విశ్వనాథం గారు కే రఘుపతి ఎస్ మహేష్ మురళి.ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ క్లినిక్కులతో సమస్యల సత్వర పరిష్కారం

**రాయచోటి** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా.సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ ఏ. వెంకటేష్, కెఆర్ఆర్సి ఎస్డిసి చంద్రశేఖర్ రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పాజిటివ్ పర్ఫార్మెన్స్ (సానుకూల పనితీరు) ప్రజల నుండి సేకరించే అభిప్రాయాలలో పురోగతి సాధించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పనితీరుపై దృష్టి పెట్టి రాష్ట్రంలో జిల్లాను మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.మదనపల్లి మండలం అంగళ్లకు చెందిన గ్రామస్తులు.. గ్రామంలో 3000 ఇండ్లు ఉన్నాయని, హంద్రీనీవా కాలువ ద్వారా త్రాగునీటిని విడుదల చేయాలని, అలాగే తొంగవారిపల్లె, ఎగువ మల్లయ్య కొండకు వెళ్లడానికి కాలువపై బ్రిడ్జి నిర్మించాలని అర్జీ సమర్పించారు.పుంగనూరు మండలం నేటిగుట్టవారిపల్లె పంచాయతీ అరంకు పల్లెకు చెందిన గ్రామానికి చెందిన జి వెంకటరమణ... అరంకు పల్లె, కంబవారి పల్లె, పీర్లవారి ఇండ్లు, దిగువ కొండమీద పల్లె, ఆవులవారి పల్లె, ఏటిగడ్డ కమ్మపల్లె 6 గ్రామాల వారికి రేషన్ షాపు 12కిమీ దూరం ఉందని, ఈ గ్రామాల వారందరికీ దగ్గరలో ఒక రేషన్ షాపును నూతనంగా మంజూరు

# సంఘసంస్కర్త అన్న బహు సాటి విగ్రహావిష్కరణలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 31 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా న్యూస్. సమాజ సేవకుడు సంఘసంస్కర్త నా బహు సాటే గ్రామం దొంగిలి మబ్బు మండలం కామారెడ్డి జిల్లాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది మహనీయులు అంటారని వారి సేవలు మనకు అందించి వారు వెళ్లిపోయారని మనం కూడా మన బాధ్యతను నిర్వర్తిస్తూ సమాజానికి సేవ చేయాలని అన్నారు. అలాగే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ హక్కులను పటిష్టంగా స్థిరపరిచిన బాబు జగ్జీవన్ రామ్ లాంటి నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమం కు హాజరైన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ మరియు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార ను మర్యాదపూర్వకంగా కలిసి వివిధ ఉపాధ్యాయుల సమస్యలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే చంద్రశేఖర్, మారుతి దళిత బహుజన జిల్లా నాయకులు, నిజాంబాద్ జిల్లా డిసిఐవి సెక్రెటరీ సీతయ్య మరియు మాజీ జెడ్పిటిసి నేలకల్ రాజు, రాథోడ్ ,సదాశివ తదితరులు పాల్గొన్నారు.







Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223